క్లుప్తంగా

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



తరిగొప్పుల: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడల్లో రాణించి సమాజసేవలో భాగస్వాములు కావాలని యూనిక్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచినీళ్ల రాకేశ్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో వాలీబాల్, క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు రాజు, గిరిధర్, రజనీకాంత్, మధు, రవికుమార్, సంపత్, అవినాశ్, నితీష్, భాను, కళ్యాణ్, రఘు పాల్గొన్నారు.

పార్టీల బలోపేతంలో విద్యార్థి సంఘాలు కీలకం

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



దేవరుప్పుల: ఆయా రాజకీయ పార్టీల అభ్యున్నతికి విద్యార్థి సంఘాల బలోపేతం కీలకమని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. గురువారం గత సార్వత్రిక ఎన్నిల నుంచి ఎంపీ ఎన్నికల వరకూ ఎన్ఎస్‌యూఐ విభాగం మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, విస్తృత ప్రచారంతో రూపొందించిన ఆల్బమ్‌ను పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు.

ధర్నాను జయప్రదం చేయాలి

చిల్పూరు: మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23వ తేదీన తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని రాజవరం గ్రామంలో శుక్రవారం నాయకులతో కలిసి ఆయన ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా నేటికీ పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. కన్నెబోయిన రవి, తీగల రమేష్, యాదగిరి, రాజు, అజీమ్, కొమురయ్య, కాల్వ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



జనగామ రూరల్: జనగామ ఎంపీడీఓగా వై.హరికృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీఓ సంపత్‌కుమార్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేయగా ప్రస్తుతం పూర్తిస్థాయి ఎంపీడీఓగా జోగులాంబ గద్వాల జిల్లాలో మల్దకల్ నుంచి హరికృష్ణ జనగామకు బదిలీపై వచ్చారు.

బడీడు పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడాలి



జఫర్‌గఢ్: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పుట్ట స్వామి కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలు, అవాస ప్రాంతాల్లో బడి బయట ఉన్న పిల్లల గుర్తింపుపై ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగరం గ్రామ శివారులోని వడ్డెరకాలనీలో బడీడు పిల్లలను స్వామి గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడి మానేసిన పిల్లలను వెంటనే తల్లిదండ్రులు బడిలో చేర్పించి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దాలన్నారు. పది, ఇంటర్ విద్యను మధ్యలో మానివేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్ ద్వారా పై తరగతులు చదివే అవకాశం ఉందని ఆయన సూచించారు.

చెక్‌డ్యాం మరమ్మతు ఎప్పుడో..?

- మట్టి, కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండిన పరిస్థితి
- మరమ్మతు చేయాలని రైతుల వినతి



కంపచెట్లు, చెత్తాచెదారంతో కూరుకుపోయిన చెక్‌డ్యాం



కంప చెట్లు పెరిగి మూసుకుపోయిన కాల్వ

రఘునాథపల్లి: బోర్లు, బావుల్లో భూగర్భజలాల పెంపుకోసం మండలంలోని కోమల్ల శివారులో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యాం కంపచెట్లు, మట్టి, చెత్తాచెదారంతో కూరుకుపోయింది. దశాబ్దాల క్రితం నిర్మించిన చెక్‌డ్యాం మరమ్మతుకు నోచుకోవడం లేదు. వరద నీటి ప్రవాహంతో కట్ట కోతకు గురై దిగువన ఉన్న రైతుల పంటలపై ఇసుక మేటలు వేస్తోంది. చెక్‌డ్యాం మత్తడి దెబ్బతిని నీరు నిల్వ ఉండక కింది నుంచి వృథాగా వెళ్తోంది. అంతే కాకుండా చెక్‌డ్యాంలోకి వరద నీరు వచ్చే కాల్వ ముళ్ల చెట్లతో మూసుకుపోయింది. దీంతో నిత్యం ఈ దారి గుండా రాకపోకలు సాగించే రైతులు, మత్స్యకారులు, గీతా కార్మికులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెక్‌డ్యాం మరమ్మతులు చేయక పోవడంతో ఏటా పంటలు దెబ్బతింటున్నాయని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని బాధిత రైతులు బత్తోజు ఆంజనేయులు, శ్రీనివాస్, అనిల్, అశోక్ వాపోతున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన చెక్‌డ్యాంను 15 ఏళ్ల క్రితం నామమాత్రంగా మరమ్మతు చేసి వదిలేశారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెక్‌డ్యాం మత్తడి మరమ్మతు, పూడిక తీత, కాల్వ పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

తెలంగాణ ద్రోహి కేసీఆర్

- డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి



భూమి పూజలో ప్రతాప్‌రెడ్డి తదితరులు

బచ్చన్నపేట: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించకుండా కాలయాపన చేసిన తెలంగాణ ద్రోహి కేసీఆర్ అని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బండనాగారం గ్రామంలో రూ. 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. ఈ ప్రాంతంలో రిజర్వాయర్ల నిర్మాణానికి ఎంతగానో కృషి చేశానని తెలిపారు. కేసీఆర్ కుటుంబ వల్లే రాష్ట్రం మరింత వెనక్కి పోయినదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, దేవస్థాన డైరెక్టర్ కొప్పురవు విప్లవ్‌రెడ్డి, ఇజ్జగిరి రాములు, జంగిలి స్వామి, చల్ల సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, పర్శరాములు, చంద్రశేఖర్, బాల్‌రాజు, కనుకయ్య, సురేష్, భాస్కర్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, రాజలింగం, భూమయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్ అన్నారు. శుక్రవారం పాలకుర్తిలో చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు స్మారక భవనంలో జిల్లా కమిటీ సభ్యురాలు ఇర్రి అహల్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాపర్తి రాజు, సింగారపు రమేశ్, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, బూడిద గోపి, జోగు ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

రఘునాథపల్లి: సంగారెడ్డిలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండలో ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు నామాల యాదగిరి, ఊరడి రాజేందర్, గోపగోని వెంకటేశ్వర్లు, జ్యోతి చంద్రయ్య, కాసర్ల లింగరాజు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతు

- ఉద్యమ గాయకుడు దరువు అంజన్న



మాట్లాడుతున్న దరువు అంజన్న

జనగామ రూరల్: ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి బీసీ కవులు, కళాకారుల మద్దతు ఉంటుందని ఉద్యమ గాయకుడు దరువు అంజన్న అన్నారు. వర్గీకరణ పోరాటానికి మద్దతుగా శుక్రవారం జనగామలో నిర్వహించిన మహా ప్రదర్శన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం తక్షణమే అమలు చేసి మూడు దశాబ్దాల పోరాటానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 7వ తేదీన ఎస్సీ వర్గీకరణ అమలు కోసం హైదరాబాద్‌లో తలపెట్టిన 'వేల గొంతులు–లక్ష డప్పుల మహా ప్రదర్శన'ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రచయిత మోహన్ బైరాగి, దండోరా కళా మండలి జిల్లా అధ్యక్షుడు గజవెల్లి ప్రతాప్, రచయితలు కన్నా పరశురాములు, వెంకటాచారి, సోమ నర్సింహచారి, పెట్లోజు సోమేశరాచారి, గట్టగల్ల సంజీవ, రెడ్డి రత్నాకర్‌రెడ్డి, చిలుమోజు సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణతోనే ఆర్థిక అసమానతలు తొలుగుతాయి

దేవరుప్పుల: ఎస్సీ వర్గీకరణతోనే ఆర్థిక అసమానతలు తొలిగిపోతాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో అక్షర గార్డెన్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, డప్పుకళాకారులు, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దండోరా కళాకారుల పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మేడ సుధాకర్ , జోగు సుదర్శన్. కిరణ్, ఎర్రబెల్లి విజయ్, భిక్షపతి,కొంగరి రాములు, భాషిపాక మధు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గుడిసెవాసులకు ఇళ్లు నిర్మించాలి

బచ్చన్నపేట: మండలంలోని గోపాల్‌నగర్ శివారులోని గుడిసెవాసులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాల్‌నగర్ చౌరస్తాలో తెలంగాణ పోరాట యోధుడు గబ్బెట గోపాల్‌రెడ్డి స్తూప నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. పర్వతం నర్సింహులు, సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, బలరాం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో బహుళ ప్రయోజనాలు



దేవరుప్పుల: క్రీడలతో యువతకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం ఇటీవల అండర్–19 విభాగం వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి వరంగల్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి ప్రతిభ కనబరిచిన పెద్దమడూరుకు చెందిన బబ్బూరి వినోద, రవి కుమారుడు మహేశ్‌ను ఆయన ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం పెద్దమడూరులో మృతి చెందిన కేమిటి మమత, గొడిశాల అబ్బయ్య కుటుంబాలను ఆయన పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

కొడకండ్ల: పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుటూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం నర్సింగాపురం గ్రామంలో దండెంపల్లి స్వరూప, అంజయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను దయాకర్‌రావు పరామర్శించారు.

కోతుల బెడదను నివారించాలి

బచ్చన్నపేట: మండల కేంద్రంలో కోతుల బెడదను నివారించాలని కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకట్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కండేయ భవనంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, పలు కుల సంఘాల బాధ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోతుల నివారణ కోసం డబ్బులు సేకచాలని, ఆ డబ్బుతో ఇనుప జాలీలు చేయించి వానరాలను పట్టి అడవుల్లో వదిలి పెట్టాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. బాలకిషన్‌గౌడ్, మల్లయ్య, వేముల బాల్‌రాజు, ప్రతాప్‌రెడ్డి, కొత్తపల్లి రాజయ్య, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, బిక్షపతి, సిద్దులు పాల్గొన్నారు.

నియామకం

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన సాంబారి రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ మండల చేనేత విభాగం సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు సామల పరమేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. తనకు పదవి వచ్చేలా కృషిచేసిన రాష్ట్ర కార్యదర్శి బండారి రాజ్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నిక

పాలకుర్తి: మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చారగొండ్ల ప్రసాద్ ఎన్నికయ్యారు. జనగామలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ పాలకుర్తిలో మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాగా, ప్రసాద్‌ను రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శులు తదితరులు అభినందించారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

తరిగొప్పుల: మండలంలో విద్యుదాఘాతానికి గురై ఓ కాడెద్దు మృతి చెందింది. మండలకేంద్రానికి చెందిన రైతు పోచమ్మల బుచ్చయ్య శుక్రవారం వ్యవసాయ పనుల్లో భాగంగా కాడెద్దులతో గొర్రుకట్టి బురద పొలాన్ని వరి నాటుకోసం సిద్ధం చేస్తున్నాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న బోర్‌వెల్ మోటారు విద్యుత్ తీగలు తగలడంతో ఓ కాడెద్దు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. రైతు బుచ్చయ్యకు స్వల్ప గాయాలయ్యాయి.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

బచ్చన్నపేట: గ్రామాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బాత్‌రూంలు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో, రామచంద్రాపూర్ గ్రామ పాఠశాలలో డ్రెయినేజీల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలల్లో మురుగు నీరు నిల్వకుండా చూడాలన్నారు. అంగన్‌వాడీల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి, సీడీపీఓ రమాదేవి, సూపర్‌వైజర్లు మనోహర, కవిత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు నర్సింహచారి, వెంకటాచారి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత



రఘునాథపల్లి: సాయం అందజేస్తున్న గ్రామస్తులు

రఘునాథపల్లి: మేకలగట్టు గ్రామానికి చెందిన పగిడిపల్లి చంద్రశేఖర్ (40) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచి చేయూతనందించారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం చేయాలని గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో ఫోన్‌పే నంబర్ పోస్టు చేయగా గ్రామస్తులు వెంటనే స్పందించారు. రెండు గంటల్లో రూ.37 వేలు జమ అయ్యాయి. గ్రామ పెద్దలు, యువకులు బాధిత కుటుంబ సభ్యులకు సేకరించిన రూ.37 వేలను అందజేసి దాతృత్వం చాటారు. వాట్సాప్ గ్రూప్‌లో చేసిన పోస్టుకు స్పందించి సాయం చేసిన వారికి మాజీ ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లు గ్రామానికి చెందిన మారెడుపాక వేణు(36) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో రూ.12,700 సాయం శుక్రవారం అందించారు. మొదట స్నేహితులు, స్వాగత్ యూత్ బాధ్యులు వేణు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు.

పరామర్శ..

మారెడుపాక వేణు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబసభ్యులకు తనవంతుగా రూ.5వేల సాయం అందజేశారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

- వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్‌వీ.వేణుగోపాలచారి



వినియోగదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఫోరం చైర్మన్ వేణుగోపాలాచారి

జఫర్‌గఢ్ : విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్‌వీ.వేణుగోపాలచారి తెలిపారు. స్థానిక సబ్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సదస్సులో వినియోగదారులు, రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ బోరు బావులకు సంబంధించిన ఓల్టేజీ హెచ్చు తగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మార్పిడి, కరెంటు మీటర్ల కేటగిరి, సర్వీసుల రద్దు వంటి సమస్యల పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దన్నదే తమ లక్ష్యమని, సదస్సులను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో ఫోరం సభ్యులు కె.రమేష్, ఆర్.చరణ్‌దాస్, ఎం. రామారావు, డీఈ వై.రాంబాబు, ఏడీ రణధీర్‌రెడ్డి, ఏఈలు విశ్వసాయితి, శంకర్, లక్ష్మీనారాయణ, శివకుమార్, ఏఓ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందేలా చూడాలి

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలోని పలు మండలాల్లో సంక్షేమ పథకాలపై అధికారులు చేపట్టిన సర్వే కొనసాగుతోంది. శుక్రవారం ఆయా మండలాల్లో డీసీఓ రాజేందర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు సర్వేను పరిశీలించి మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల కోసం అర్హుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. అధికారులు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: ఫతేషాపూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న డీసీఓ రాజేందర్‌రెడ్డి



జనగామ: సర్వేలో పాల్గొన్న కౌన్సిలర్ శ్రీనివాస్



స్టేషన్‌ఘన్‌పూర్: ఛాగల్లులో ..ఎంపీడీఓ విజయశ్రీ



తరిగొప్పులలో.. స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్



జఫర్‌గఢ్: సాగరంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

పోలీసు కళాజాతా



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై మ్యాజిక్‌షో ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ జి.వేణు మాట్లాడుతూ ప్రజలు, యువత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్సై రమేశ్, కళాబృందం బాధ్యులు నాగమణి, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీని వాస్, నారాయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



పవన్‌కుమార్ (ఫైల్)

పాలకుర్తిటౌన్: కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి సంక్రాంతి పండుగను ఎంతో సంబురంగా జరుపుకున్నాడు. కనుమ రోజు స్నేహితులతో సరదాగా బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. రెండు రోజులుగా ఆ యువకుడి ఆచూకీ కానరావడం లేదు. ఈ ఘటన మండలంలోని బమ్మెర గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని కొత్తపేటకు చెందిన నాలుకల రవికుమార్‌కు మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన యువతి జయంతితో గత నెల 26వ తేదీన వివాహమైంది. వివాహం తర్వాత తొలి పండుగ అత్తగారింటి వద్ద జరుపుకుందామని బమ్మెరకు వచ్చాడు. భార్య జయంతి పుట్టింటికి అంతకుముందే వచ్చింది. కాగా, రవికుమార్ కనుమ పండుగ రోజు(బుధవారం) బమ్మెర పరిధిలోని ఎల్లమ్మగడ్డ తండాలో జరిగే ఆలేటి ఎల్లమ్మ జాతరకు భార్యతో కలిసి వెళ్లాడు. తిరిగి అత్తగారింటికి వచ్చిన తర్వాత స్నేహితులను కలిసి వస్తానని చెప్పి అదేరోజు రాత్రి 7.30 గంటలకు భార్యకు చెప్పి రవికుమార్ బయటకు వెళ్లాడు. కొంత సమయం తర్వాత భార్య ఫోన్ చేయగా స్నేహితులతో ఉన్నానని వారు కారులో డ్రాప్ చేస్తారని సమాధానమిచ్చాడు. అర్ధరాత్రి సమయం దాటినా ఇంటికి రాకపోవడంతో భార్య ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. ఆందోళన చెందిన భార్య, అత్తామామలు ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఎంతకీ ఆచూకీ లభించకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్య జయంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచి చైర్మన్ తిరుపతి రావు అన్నారు. శుక్రవారం యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్రావు పిలుపు మేరకు ఆలేరు బ్రాంచ్ ఆధ్వర్యాన జనగామలో నిరసన వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. వంగపల్లి నుంచి ఇప్పగూడ వరకు అన్ని స్టేషన్ల యూనిట్లతో ఈ కార్యక్రమాలు జరిగాయి. బ్రాంచ్ సెక్రెటరీ డి.ఏలేందర్, ఎం. రమేశ్, శ్రీశైలం , తిరుపతి, సుధాకర్, కిరణ్, స్వర్ణలత, రాజ్యలక్ష్మి, రమేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: రైల్వేలో పనిచేస్తున్న ట్రాక్‌మన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌సీఆర్ ఎంయూ ఇంజనీరింగ్ కాజీపేట బ్రాంచి సెక్రటరీ ఇల్లందుల రాజేందర్ డిమాండ్ చేశారు. ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో తోటి రైల్వేకార్మికులతో కలిసి ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రైల్వే ట్రాక్‌మన్ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని, ట్రాక్‌మెయింటెయినర్స్ అన్ని ఖాళీలను భర్తీ చేయాలని, డ్యూటీ రోస్టర్ రెండు షిఫ్టులుగా ఉండాలని, ట్రాక్ మెయింటెయినర్స్‌కు పనిభారం తగ్గించాలని ఆయన కోరారు. యూనియన్ నాయకులు కె.భిక్షపతి, కరుణచారి, నర్సింహస్వామి, దేవయ్య, భాస్కర్, బాలరాజు, రాజ్‌పాల్ పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం, మానసికోల్లాసం



బహుమతులు అందజేస్తున్న అతిథులు

పాలకుర్తి: క్రీడల ద్వారా ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, 4వ బెటాలియన్ పీటీసీ సీఐ కాశీరాం, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌నాయక్ అన్నారు. పాలకుర్తి మండలం నారబోయిన గూడెంలో గురువారం రాత్రి సేవాలాల్‌సేన ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడల ముగింపులో వారు పాల్గొని మాట్లాడారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని అన్నారు. పోటీల్లో చెన్నూరు ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానం వావిలాల, తృతీయ స్థానం పాలకుర్తి, నాల్గవ స్థానం ఈరవెన్ను, ఐదవ స్థానం నల్లిగాని తండా టీంలు నిలిచాయి. అనంతరం గెలుపొందిన జట్లకు అతిథులు బహుమతులను అందజేశారు. గణేష్, శ్యామ్, సతీష్, హుస్సేన్, శ్రీదర్, యాకన్న, సంజు తదితరులు పాల్గొన్నారు.

రేపు విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక



జనగామ రూరల్: విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ఈనెల 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షుడు అడ్లూరి రవీంద్రాచారి తెలిపారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ(కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకార) కులస్తులు ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో నమోదు చేయించుకోవాలని, ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ వేదికలో అమ్మాయి లేదా అబ్బాయితో పాల్గొనాలని, వారు అందుబాటులో లేకుంటే ఫొటో బయోడేటాతో తల్లిదండ్రులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. రామేశ్వరాచారి, నరసింహచారి, సాంబాచారి, నగేష్‌చారి, చక్రపాని, సత్యనారాయణ, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సిద్దిరాములు, రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.